ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -278 పేజీలు - 08 వెల - 04/- గురువారం 14 ఆగస్టు 2025

## భారీ వర్షాలతో అప్రమత్తమైన ప్రభుత్వం

- అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత
- జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశం




2లో.

## ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వద్దు..



ఏపీని 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దుతామన్న చంద్రబాబు

- ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదు: సీఎం చంద్రబాబు
- వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేయొద్దని అధికారులకు ఆదేశం
- ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని కీలక సూచన
- పంపిణీ నష్టాలు, బహిరంగ మార్కెట్ కొనుగోళ్లు తగ్గించాలని స్పష్టం
- వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు వద్దని తేల్చిచెప్పిన ముఖ్యమంత్రి



అమరావతి,**ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** ఆంధ్రప్రదేశ్‌ను 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అదే సమయంలో, విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారులపై ఎలాంటి భారం మోపవద్దని ఆయన స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల తగ్గింపు వంటి కీలక అంశాలపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మిగతాది 2లో...

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

- సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు
- తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



2లో.

## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం



అమరావతి,**ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్ లు 2023 అక్టోబర్ 21 న హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ-వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

## అస్తవ్యస్తంగా జిల్లాల విభజన పక్రియ

ప్రజల నుంచి వినతుల స్వీకరణ

పొరపాట్లను సరిచేస్తాన్న మంత్రి అనగాని



అమరావతి,**ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** :గత ప్రభుత్వం జిల్లాల విభజన పక్రియను అస్తవ్యస్తంగా చేసిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. వాటిని సరిదిద్దుతున్నామని అన్నారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూస్తామని అన్నారు. సచివాలయంలో మంత్రివర్గ ఉప సంఘం సమావేశం ముగిసిన అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడారు. మిగతాది 2లో...

## ఓటమి భయంతోనే అరాచకాలు..

పులివెందుల ఘటనలపై జగన్

- పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికపై వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు
- టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడ్డారంటూ కొన్ని వీడియోల ప్రదర్శన
- 'కాల్చి పారేస్తా' అంటూ డీఎస్పీ బెదిరించారని విమర్శ
- మంత్రి రామప్రసాద్ రెడ్డి బూత్‌లోకి వెళ్లి ఏజెంట్లపై దాడి చేశారని ఆరోపణ



అమరావతిఆగస్టు **13ఆంధ్ర ప్రగతి :**
పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక సందర్భంగా అధికార తెలుగుదేశం పార్టీ అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలవడం కోసం టీడీపీ నేతలు పోలీసులను, మంత్రులను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారని విమర్శించారు మిగతాది 2లో...



## ప్రజలకు భయం పోయి. జగన్‌కు పట్టుకుంది

- పులివెందులలో ప్రజాస్వామ్యం నిలిచింది
- దొంగ ఓట్ల జమానా జగన్ హయాంలోనే ప్రారంభం
- అందుకు అనంత జిల్లాలయే నిదర్శనం
- మీడియా సమావేశంలో పయ్యావుల కేశవ్

అమరావతి,**ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజమన్నారు. మిగతాది 2లో...

## కుక్కల తరలింపు తీర్పు సమీక్షిస్తా

అభ్యంతరాల నేపథ్యంలో

సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి



న్యూఢిల్లీ,**ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. దిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. మిగతాది 2లో...

## సావర్కర్, గాడ్సే వారసులతో ప్రాణహాని

రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

-రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,**ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారుమిగతాది 2లో...

# ఓటమి భయంతోనే అరాచకాలు..

(మొదటి పేజి తరువాయి)

ఈ ఘటనలకు సంబంధించిన కొన్ని వీడియో ఫుటేజ్‌లను ఆయన మీడియా ముందు ప్రదర్శించారు. పులివెందుల డీఎస్పీ ఒకరు 'కాల్చి పారేస్తా నా కొ..!' అంటూ తమ పార్టీ కార్యకర్తలను బెదిరించారని జగన్ ఆరోపించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన ప్లే చేసి చూపించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరుగుతుంటే, ఓ అధికారి ఇలాంటి భాష వాడటం దారుణమని ఆయన మండిపడ్డారు. దీనికితోడు, పులివెందుల పట్టణంలోని వైసీపీ ఎమ్మెల్యే కార్యాలయానికి డీఐజీ కోయ ప్రవీణ్ వెళ్లి హడావిడి సృష్టించారని ఆరోపించారు. మరో ఘటనలో, రాయచోటి ఎమ్మెల్యే, మంత్రి రామప్రసాద్ రెడ్డికి సంబంధం లేకపోయినా ఒంటిమిట్ట మండలంలోని చిన్నకొత్తపల్లె గ్రామానికి వెళ్లి పోలింగ్ బూత్‌లో రౌడీయిజం చేశారని జగన్ విమర్శించారు. మంత్రి సమక్షంలోనే తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగి, వారిపై దాడి చేశారని ఆరోపించారు. తుమ్మలపల్లి గ్రామంలో జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత భూపేశ్ రెడ్డి పీఏ సుదర్శన్ రెడ్డి దొంగ ఓట్లు వేయించడానికి ప్రయత్నించారని, ఓటర్ల స్లిప్పులు పంచుతూ కెమెరాకు చిక్కారని తెలిపారు. ప్రజల మద్దతుపై నమ్మకం లేకపోవడం వల్లే చంద్రబాబు ఇలాంటి దౌర్జన్యపూరిత చర్యలకు పాల్పడుతున్నారని జగన్ దుయ్యబట్టారు. ప్రజలు తమకు ఓటు వేయరనే భయంతోనే టీడీపీ నేతలు ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని అన్నారు. 2017లో నంద్యాల ఉపఎన్నికలో కూడా టీడీపీ ఇదే తరహాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆయన గుర్తుచేశారు. నిజంగా ప్రజలకు మంచి చేసి ఉంటే, ఇలాంటి అక్రమాలకు దిగాల్సిన అవసరం ఏముందని ఆయన చంద్రబాబును ప్రశ్నించారు.

# భారీ వర్షాలతో అప్రమత్తమైన ప్రభుత్వం

- అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

**అమరావతి,ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** : ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో గురువారం కోస్తా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వేళ.. ఎటు-వంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆమె కీలక సూచనలు చేశారు. ఇక సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు. వరద ప్రవాహం కారణంగా.. మొదటి ప్రమాద హెచ్చరిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేయాలన్నారు. లోతట్టు- ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, చెట్ల వద్ద ఉండరాదని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అనిత సూచించారు. మరోవైపు భారీ వర్షాలు, అల్ప పీడనం ఏర్పడిన వేళ.. సోషల్ మీడియాలోని వదంతులను నమ్మవద్దంటూ ప్రజలకు ఆమె కీలక సూచన చేశారు. చాలా అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శి జి. జయలక్ష్మి, డైరెక్టర్ ప్రఖర్ జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సావర్కర్, గాడ్సే వారసులతో ప్రాణహాని

(మొదటి పేజి తరువాయి)

ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

# కుక్కల తరలింపు తీర్పు సమీక్షిస్తా

(మొదటి పేజి తరువాయి)

వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ (ఉ॥కె)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

# అస్తవ్యస్తంగా జిల్లాల విభజన పక్రియ

(మొదటి పేజి తరువాయి)

గత ప్రభుత్వం తొందరపాటు- చర్యలు, ఒత్తిళ్లతో జిల్లాల విభజన ప్రజలకు అనుకూలంగా చేయలేదు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వినతులిచ్చారు. ఆయా అంశాలపై సమావేశంలో చర్చించాం. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రులం రెండు గ్రూపులుగా విడిపోయి జిల్లాల్లో పర్యటిస్తారని అన్నారు. 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సమావేశం ఏర్పాటు- చేస్తాం. ప్రజా ప్రతినిధులు, ప్రజలతో సమావేశమై వినతులు స్వీకరిస్తాం. సెప్టెంబర్ 2 నాటికి గ్రీవెన్స్ పూర్తి చేస్తాం. ప్రజలు తమ వినతులను ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇవ్వవచ్చని అన్నారు అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి సీఎం చంద్రబాబుకు నివేదిక ఇస్తాం. మంత్రివర్గంలో చర్చించిన తర్వాత సీఎం తుది నిర్ణయం తీసుకుంటారు. డిసెంబర్ చివరి నాటికి సరిహద్దుల మార్పుల పక్రియ పూర్తి చేస్తాం. జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్ సరిహద్దులను మాత్రమే మేం మార్చగలం. నియోజకవర్గాల్లో మార్పులు చేర్పులను ప్రస్తుతం చేయడం లేదు. కొత్త జిల్లాల ఏర్పాటుపైనా సమగ్రంగా చర్చిస్తాం అని అనగాని వివరించారు. జిల్లా కేంద్రాలు చాలా దూరంగా ఉండటం వల్ల ప్రజలు కష్టాలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్రానికి 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. పరిపాలనా సౌలభ్యమే మాకు ముఖ్యం. ప్రజలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటాం. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, పోలవరం ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తాం అని మంత్రి వివరించారు. ఇదిలావుంటే సర్వేపల్లిని నెల్లూరులోనే కొనసాగించాలని మాజీమంత్రి సోమిరెడ్డి ఉపసంఘాన్ని కోరారు.

# ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వద్దు..

(మొదటి పేజి తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. "భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించాలి," అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 8.9% పెరిగే అవకాశం ఉందని, ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు.

వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన సీఎం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌కో ఆధీనంలో ఉన్న ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌ను లీజుకు ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని అంచనా వేశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని, యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80కి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.

**నష్టాలు తగ్గించి.. కొనుగోళ్లు నియంత్రించాలి**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలను గణనీయంగా తగ్గించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫీడర్లను సమర్థవంతంగా నిర్వహించడం, స్థానికంగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను అక్కడే వినియోగించడం ద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను అరికట్టవచ్చని అన్నారు. గతంలో తాను ప్రవేశపెట్టిన ఎనర్జీ ఆడిటింగ్ విధానాన్ని మళ్లీ అమలు చేసి విద్యుత్ చౌర్యాన్ని, నష్టాలను గుర్తించాలని సూచించారు. పెరిగే డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు విద్యుత్ కొనుగోళ్లకు బదులుగా 'పవర్ స్వాపింగ్' వంటి విధానాలను అనుసరించాలని తెలిపారు.

**సౌర, పవన విద్యుత్‌కు పెద్దపీట**

థర్మల్ విద్యుత్ యూనిట్‌కు రూ.5 నుంచి రూ.6 ఖర్చవుతుండగా, పవన విద్యుత్‌కు కేవలం రూ.4.6 మాత్రమే వ్యయం అవుతోందని సీఎం గుర్తుచేశారు. రాష్ట్రంలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలున్నాయని, ఆ దిశగా ప్రాజెక్టులను ప్రోత్సహించాలని అన్నారు. రాయలసీమలో పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టులకు విస్తృత అవకాశాలున్నాయని పేర్కొన్నారు. పీఎం-సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని వేగవంతం చేయాలని, ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పథకం పురోగతిపై ప్రతినెలా తానే స్వయంగా సమీక్షిస్తానని స్పష్టం చేశారు.

అలాగే, వ్యవసాయానికి ఎక్కడా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని సీఎం చంద్రబాబు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. పాతబడిన విద్యుత్ లైన్లను గుర్తించి, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు 'ప్రెడిక్టివ్ మెయింటెనెన్స్' టెక్నాలజీని వాడాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

**న్యూఢిల్లీ,ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# ప్రజలకు భయం పోయి.జగన్‌కు పట్టుకుంది

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో కానిస్టేబుల్ వెళ్లి అవినాష్‌రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా?మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారని మంత్రి పయ్యావుల వ్యాఖ్యానించారు. దొంగఓట్ల గురించి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ , మాణిక్యం ఠాగూర్ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. వైసీపీ దొంగఓట్ల వ్యవహారాన్ని ఉరవకొండ నుంచి మొదలుపెట్టిందని గుర్తు చేశారు. తాము ప్రజల్ని నమ్ముకున్నామని, దొంగఓట్లను నమ్ముకోలేదని స్పష్టం చేశారు. ఈ దొంగఓట్ల విషయంలో వైసీపీ వారే.. హాట్ లైన్ ద్వారా రాహుల్ గాంధీకి చెప్పి నేర్పించినట్టు ఉందని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏలో బలమైన, నమ్మకమైన భాగస్వామ్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకప్పుడు తమ పార్టీ మెంబరే అని తెలిపారు. మీకు కేసీఆర్ మధ్య సంబంధ బాంధవ్యాలు ఏమైపోయాయని, గిఫ్టులు రిటర్న్ గిఫ్టులు ఏమైపోయాయని విమర్శించారు. వైసీపీ నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారని పేర్కొన్నారు. రేపు వచ్చే పులివెందుల ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఇప్పుడు జాతీయ స్థాయిలో గొప్పలీడర్ అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. మరో పదేళ్లపాటు- చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శచడం పక్కన పెట్టి వైసీపీ నేతలు వచ్చే ఎన్నికల బరిలో నిలిచేందుకు అర్హులుగా ఉంటారో లేదో చూసుకోవాలని పయ్యావుల హితవుపలికారు.

# పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

**తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు**

**కృష్ణా నది, బుడమేరులకు వరద ఉధృతి**

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**



**విజయవాడ,ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :**

తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలిన చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు-వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన లయోలా కాలేజీ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు- ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేట-మాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి- విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దాన దినోత్సవం.

**శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ లో అవయవ దానంపై అవగాహన సదస్సు.**

**అవయవ దానం పై కరపత్రాలు విడుదల చేసిన గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి.**

**అవయవ దానం పై అవగాహన కల్పించిన డాక్టర్ సహదేవుడు,డాక్టర్ రవి కృష్ణ.**

**అవయవ దానం పై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విజేత లైన విద్యార్థులకు లయన్స్ క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్ సౌజన్యం తో బహుమతి ప్రదానం.**











**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 13:**
ఆగస్టు 13 ప్రపంచ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ స్థానిక శ్రీ గురు రాఘేంద్ర బ్యాంకు కోచింగ్ కేంద్రంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, సీనియర్ వైద్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని విద్యార్థులకు అవయవ దాన ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవయవ దానం పై ప్రజా అవగాహన కరపత్రాన్ని డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి విడుదల చేశారు. క్లబ్ కోశాధికారి అమిదేల జనార్ధన్ సౌజన్యంతో అవయవదానంపై ప్రసంగించిన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు ప్రసంగిస్తూ మనిషి సాధారణంగా మరణించిన తర్వాత మరణించిన ఆరు గంటల లోపు రెండు నేత్రాలను దానం చేయవచ్చని, బ్రతికి ఉన్న సమయంలో తమకున్న రెండు మూత్రపిండాలలో ఒక దానిని, అదేవిధంగా కొంత భాగం కాలేయాన్ని, కొంత భాగం చర్మాన్ని దానం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.వివిధ కారణాల రీత్యా ప్రమాదాలలో బ్రెయిన్ డెత్ (జీవన్ మృతుడు)అన్న స్థితికి చేరుకున్న మనుషుల నుండి బంధువుల అనుమతితో గుండె, మూత్రపిండాలు ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్, కాలేయం,రెండు నేత్రాలు అవసరం ఉన్న వారికి అమర్చి పునర్జన్మను ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఏటా దేశంలో అవయవ దానం లభించక ఐదు లక్షల మంది,మరణిస్తున్నారని,లక్షన్నర మంది మూత్రపిండ అవయవం అవసరం ఉన్నవారు, ప్రతి ఏటా పది లక్షల మంది నేత్రాలలో కార్నియా మార్పు ద్వారా కంటి చూపు కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారని తెలిపారు. బ్రెయిన్ డెత్ అయిన వారి బంధువులకు అవయవదానంపై అవగాహన కలిగితే వీరందరికీ పునర్జన్మను అందించే అవకాశం దొరుకుతుందని, అవయవదానంపై ప్రజలలో అవగాహన పెంచడం కోసం మేధావులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, అధిక సంఖ్యలో బ్యాంక్ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి.

**పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 13:**
జిల్లాలోని ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో కూడిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 27వ తేదీ జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. పర్యావరణానికి హాని కలవకుండా రసాయనాలతో చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రసాయనాలతో చేసిన విగ్రహాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగం వల్ల పర్యావరణానికి పెను నష్టం వాటిల్లోందన్నారు. పిఓపి విగ్రహాల తయారీలో ఉపయోగించే జిప్సం సల్ఫర్ మెగ్నీషియం మరియు సీసం వంటి రసాయనాలు అత్యంత ప్రమాదకరమైనవి ఇవి సాధారణంగా నీటిలో త్వరగా కరగవని వాటి ప్రభావం మానవుల పైనే కాకుండా మొక్కలు మరియు జంతువులపై కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. రసాయనాలు కలిపిన నీటిలో ఊపిరితిత్తుల సమస్యలు, కంటి సమస్యలు మరియు మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు పిఓపి తో చేసిన వినాయక విగ్రహాలకు బదులు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు.

**ఈనెల 25వ తేదీ 2 వేల వినాయక విగ్రహాలు పంపిణీ.**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ నంద్యాల కలెక్టరేట్లో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కల్పిస్తూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్ రెడ్డి, ఏఈఈ రామకృష్ణ, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 13:** నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ మొదలు కొని కార్యక్రమం ఆద్యంతం వరకు చేస్తున్న ఏర్పాటులను జెసి పరిశీలించారు. వేదిక బ్యాక్ డ్రాప్, పోలీస్ సాయిద దళాల మార్చి ఫాస్ట్ ను స్వాతంత్ర సమర యోధుల సన్మానం తదితర ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. డి ఆర్ డి ఏ, డ్వామా వ్యవసాయం, స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉద్యానం, సూక్ష్మ సేద్యం సివిల్ సప్లైస్, జిల్లాలోని తదితర శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే ఛాయా చిత్ర ప్రదర్శనలు, అధికారులకు, విఐపి లకు గ్యాలరీల ఏర్పాటు మంచినీటి వసతి వాహన పార్కింగ్ వంటి ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి.

**డిసెంబర్ నాటికి వివిధ దశలలో ఉన్న ఇల్లు పూర్తి చేయాలి.**


**పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 13:**
హౌసింగ్ పథకం ద్వారా జిల్లాకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.
సోమవారం కలెక్టరేట్లోని తమ చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని హౌసింగ్ రిలేటెడ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు.ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రోజురోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు పేదల ఇళ్ల



నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు దృష్టిలో పెట్టుకోని పనిచేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశాలు ఏర్పాటు చేసి మరింత పురోగతి సాధించాలన్నారు. నంద్యాల జిల్లాకు మొత్తం 59239 ఇల్లు మంజూరు కాగా అందులో 31682 ఇల్లు పూర్తయ్యాయని మిగిలినవి వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. గతంలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అడ్వాన్స్ పేమెంట్ ఇవ్వడం జరిగిందని ఇవన్నీ పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు.
ఐ హెచ్ హెచ్ ఎల్ టాయిలెట్స్ జిల్లాకు మొత్తం 23707 మంజూరయ్యాయని ఇందులో 11661 టాయిలెట్స్ పూర్తయ్యాయి మిగతావి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. పీఎం జన్మాన్, ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయమహా అభియాన్ పథకం కింద జిల్లాలో చెంచులకు 526 ఇల్లు మంజూరయ్యాయని ఇందులో 221 ఇల్లు పూర్తయ్యాయని మిగిలినవి వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.హౌసింగ్ అధికారులు పేదల ఇళ్ల నిర్మాణాలను సీరియస్ గా తీసుకొని నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కామ్రేడ్ యూసఫ్ గారి కి విప్లవ జోహార్లు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 13:**నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన కామ్రేడ్ యూసఫ్ గారు సిపిఎం పార్టీకి గ్రామ శాఖ కార్యదర్శిగా చురుకుగా పనిచేస్తూ నిన్నటి దినం అనారోగ్య కారణంగామరణించాడు. కానాల లో గల ఆయన స్వగృహంలో ఈ సభ భౌతిక కాయానికి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ గారు పూలమాల వేసి, సిపిఎం ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. సిపిఎం మండల నాయకులు బాల వెంకట్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిపిఎం కానాల గ్రామ నాయకులు వలి, దస్తగిరి తో పాటు పార్టీసభ్యులు నివాళులర్పించి సంతాపం వ్యక్తం ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీకి ఆకర్షతుడై డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుగా, పార్టీ శాఖ కార్యదర్శి కానాల గ్రామంలోని పేదల ఇళ్ల స్థలాల సమస్య పైన, గ్రామంలోని మౌలిక సదుపాయాల సమస్యలపై, రైతులందరికీ యూరియా ఇవ్వాలని, పండించిన పంటలు గిట్టుబాటు ధర ఇవ్వాలని, నేషనల్ హైవే భూసేకరణలో పేద రైతులు భూములు కోల్పోకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేసి, పేదల భూమి నిలబెట్టడంలో జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. నిత్యం పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన కామ్రేడ్ యూసఫ్ గారికి జోహార్లు అంటూ, ఆయన కుటుంబానికి సిపిఎం పార్టీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# గిరిజనుడు పై దాడి అమానుషం.

**నిందితులపై అత్యాయత్న, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి. - గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 13:**
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత గిరిజనుడికి పరామర్శించి ఆత్మకూరు డిఎస్పి ని ఫోన్లో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజు నాయక్ తెలిపారు.
నంద్యాల జిల్లా వెలుగోడు మండలం జమ్మి నగర్ తండాకు చెందిన లక్ష్మణ నాయక్ గిరిజనులపై ముగ్గురు వ్యక్తులు కర్రలతో రాడ్లతో దారుణంగా అమానుషంగా ముక్కుముడిగా దాడి చేశారు. లక్ష్మణ నాయక్ ఎంత చెప్పినా, కేకలు వేసిన వినకుండా అతనిపై హత్యా ప్రయత్నానికి పాల్పడ్డారు.డబ్బులు అప్పు ఉన్నాడని అడిగినందుకు డబ్బులు ఇచ్చే ప్రసక్తే లేదంటూ ఇంటి దగ్గరికి వచ్చిన గిరిజనుడు పై చిందులు వేస్తూ నానా దుర్భాషలాడుతూ కులం పేరుతో దూషించడమే కాకుండా విచక్షణ రహితంగా దాడి చేశారు. రాడ్లతో దాడి చేయడంతో రెండు చేతులకు తీవ్ర గాయాలయింది ఒక చేయి అక్కడికక్కడే ఒక చెయ్ పూర్తిగా ఎముక



విరగడంతో తీవ్ర గాయాలయ్యాయి. అత్యవసర వైద్యం నిమిత్తం కొరకు వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందించారు. మెరుగైన వైద్యం కొరకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు ఎమర్జెన్సీలో ఎక్స్రే తీయడంతో పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు గిరిజనుడి లక్ష్మ నాయక్ పై జరిగిన హత్యా ప్రయత్నం జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తీవ్రంగా ఖండిస్తూ నిందితులను వెంటనే అదుపులోకి తీసుకొని వారి పైన అత్యాయత్నం కేసు, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనుడు పై జరిగిన ఘటన గురించి ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ గారిని రాజు నాయక్ వివరించారు. ఆయన వెంటనే స్పందిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయనతోపాటు రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి నాయక్, యువజన జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, హనుమ నాయక్, బాధితుడి బంధువులు ఉన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ నియామకం పట్ల కె.పి.వి.సుబ్బారావు హర్షం.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ,ఆగస్టు13:**



బ్రాహ్మణ కార్పొరేషన్ నుపునరుద్ధరించి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ను కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం పట్లబ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి.సుబ్బారావుఒక పత్రికా ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. కార్పొరేషన్ చైర్మన్ నియామకం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబుకు కృత్ఞతలుతెలిపారు. 2015బి2019 మధ్య కాలంలోకార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు జరిగిన మేలు బ్రాహ్మణకుటంబాలు మరువలేదని, అంతే ఆశతో కార్పొరేషన్ పునరుద్ధరణ కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కార్పొరేషన్ చైర్మన్ నియామకం జరగటంతో బాడీ ఏర్పాటుకు త్వరిత గతంగాపూర్తిచేసి బ్రాహ్మణులకు మేలు జరిగే లాగా చర్యలుతీసుకోవాలని ఆయనకోరారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 13:** బుధవారం నాడు నంద్యాల పట్టణంలోని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ నున్నా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నంద్యాల లోని ఎరువుల మరియు పురుగు మందుల దుకాణాలలో సహాయ వ్యవసాయ సంచాలకులు, నంద్యాల వారు శ్రీ ఆంజనేయ మరియు మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.తనిఖీలో భాగంగా దుకాణం లోని ధ్రువపత్రాలను స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్, అలాగే యూరియా భౌతిక నిలువలు మరియు ఈ పాస్ మిషన్ లలో వున్న స్టాక్ వివరాలను సరి చూడడము జరిగినది వారికి వచ్చిన ఎరువుల స్టాక్ లను మరియు బిల్లులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు నున్నా వెంకటేశ్వర్లు మాట్లాడూ మండలములోని ప్రతి ఎరువుల మరియు పురుగు మందుల యాజమానులు ప్రభుత్వం ( వ్యవసాయ శాఖ)నుండి అనుమతులు వున్న ఎరువులు మరియు పురుగు మందులు మాత్రమే అమ్మాలని, స్టాక్ బోర్డ్ ప్రతి రోజూ అప్డేట్ చేయాలని, ఎరువులు మరియు పురుగు మందులు కొన్న ప్రతి రైతు కి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు.ప్రతి ఎరువుల ధుఖాన యాజమానులు తప్పని సరిగా ఐఎఫ్ఎమ్ఎస్ మెషీన్ లో మరియు ఫిజికల్ స్టాక్ రిజిస్టర్ స్టాక్ లు సమానంగా వుండాలని, అలాగే ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మితే వారిపై ఎఫ్ సి ఓ 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 13:**పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల టిడిపి కార్యాలయం నందు లక్ష 53 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా గోస్పాడు మండలం దేవగుంట్ల గ్రామానికి చెందిన పవన్ కుమార్ కు 1,25,000 , నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన పుల్లా రెడ్డి కి 28,000 రూపాయలు బాధ్యత కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మందు బాబులకు పర్మిట్ రూమ్ లు.



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 13:**ఆంధ్రప్రదేశ్ లోని మందు బాబులకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. ఏపీ ఎక్సైజ్ రూల్స్ 2024ను సవరణ చేస్తూ.. ఏపీలో పర్మిట్ రూమ్‌లు అనుమతించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీవో ఎంఎస్ నెంబర్ 273కి అనుమతించింది. పర్మిట్ రూమ్‌లకు సంబంధించి నియమ నిబంధనలను ఉత్తర్వుల్లో పేర్కొంది.పర్మిట్ రూమ్‌లు అందు బాటులో లేకపోవడం వల్ల బహిరంగంగా మద్యపానం చేస్తున్నారని, దీనికారణంగా సామాన్యులకు ఇబ్బంది కలుగుతుందని గుర్తించిన ప్రభుత్వం పర్మిట్ రూమ్‌ల కు అనుమతి ఇచ్చింది. ఇందుకోసం నవంబర్ 10వ తేదీలోపు 2025-26 సంవత్సరానికి సంబంధించిన లిక్కర్ పర్మిట్ రూమ్ లైసెన్సు రుసుము చెల్లించాలి. దీనికి మద్యం దుకాణాల లైసెన్సుదారులు దరఖాస్తు చేసుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. 2025- 26 సంవత్సరానికి మాత్రమే ఆ పర్మిట్ రూమ్ లైసెన్స్ వర్తిస్తుందని తెలిపారు.పర్మిట్ రూమ్ లైసెన్స్‌కు యాన్యువల్ ఫీజుగా రూ.55లక్షల వరకు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఉన్న వారికి రూ.5లక్షలు ఫీజు. అదేవిధంగా రూ.65 నుంచి రూ.85లక్షల రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఉన్న వారికి రూ.7.50లక్షలు ఫీజు నిర్ణయించినట.

# ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను పరిరక్షించండి.

## విద్యా హక్కు చట్టం నిర్వర్తించని కే పి జి పాఠశాలపై చర్యలు తీసుకోండి.


**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 13:**
ఆళ్లగడ్డ పట్టణంలో పడకండ్ల రోడ్డు నందు ఒకే క్యాంపస్ లో రెండు ఎయిడెడ్ ప్రభుత్వ పాఠశాలలు ఒక ప్రైవేటు పాఠశాల నడపడం జరుగుతోంది ఈ పాఠశాలలు ప్రభుత్వ ఏయిడేడు పాఠశాలల లేక ప్రైవేటు పాఠశాలల అని చెప్పేసి విద్యార్థి సంఘాలుగా రాయలసీమ ప్రాంతీయ పాఠశాల సంయుక్త కార్యాలయం నందు ఏడి విజయ్ కుమార్ కు ఒకే క్యాంపస్ లో మూడు పాఠశాలలు నడుపుతూ ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు ఆ క్యాంపస్ నందు ఒకే టాయిలెట్స్ కాంప్లెక్స్ ను వాడడం ఎయిడెడ్ పాఠశాలలకు కనీస తరగతులు రేకుల షెడ్డు నందు ఏర్పాటు చేయడము అదే క్యాంపస్ లోని ప్రైవేట్ పాఠశాల గా చలామణి అవుతున్న కెపిజి పాఠశాల నడపడం జరుగుతోంది. హెచ్ పి ఎం ఏయిడేడు పాఠశాలకు సంబంధించిన ఒక ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉద్యోగి అయితే అతను అదే క్యాంపస్ లోని ప్రైవేటు పాఠశాలకు హెచ్ఎం గా బాధ్యతలు నిర్వహించడం జరుగుతోంది వీటి పైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి దృష్టికి నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి



తీసుకెళ్లిన ఇంతవరకు వారి పైన ఆ స్కూలు పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఇంతకు ఆ పాఠశాల క్యాంపస్ ఎయిడెడ్ పాఠశాలకు సంబంధించిన క్యాంపస్సా లేక ప్రైవేటు పాఠశాలకు సంబంధించిన అధికారులు తెలియజేయలేదని ఒక క్యాంపస్ నందు హెచ్ పి ఎం, వాసవి ఓరెంటిల్ అప్పర్ ప్రైమరీ పాఠశాల అలాగే కె పి జి ప్రవేట్ పాఠశాలను నిర్వహిస్తున్న కరస్పాండెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కనీస వసతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్య హక్కు చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయకుండా ప్రభుత్వ ఏయిడెడ్ పాఠశాలకు తరగతులు గదులను కూడా ప్రైవేట్ పాఠశాల ఆక్రమించుకొని ప్రైవేటు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు తప్పనిచ్చే ప్రభుత్వ విద్యార్థులను ప్రోత్సహించడంలో పూర్తిస్థాయిలో విఫలం చెందారు. వెంటనే కెపిజి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల ను కాపాడాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి,తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజ్ ఆధ్వర్యంలో పై పాఠశాల పై చర్యలు తీసుకోవాలని వెంటనే గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వ ఏయిడెడ్ పాఠశాలను పరిరక్షించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ కు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 13:**
సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో టేక్కే మార్కెట్ ఎదురుగా కేంద్ర ప్రభుత్వ రైతు ,కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశ రైతులు ప్రజలకు నష్టం కలిగించే బ్రిటన్ ,అమెరికా దేశాలతో చేసుకుంటున్న వాణిజ్య ఒప్పందాల నకలు ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి., రామచంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెన్న బాల వెంకట్, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న, సిఐటియు నాయకులు గోపాల్, దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు ,కార్మిక సంఘాల నాయకులు రామచంద్రుడు ,సోమన్న, లక్ష్మణ్, నరసింహ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశంలోనే రైతులకు కార్మికులకు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే విధానాలు అవలంబిస్తుందని, ప్రధానంగా కార్మిక వర్గానికి నష్టదాయకమైన లేబర్ కోడ్లను అమలు చేస్తున్నదని, దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే అన్నదాతల కడుపులు కొట్టే విధంగా కార్పొరేట్ కంపెనీలకు, బ్రిటన్ ,అమెరికా లాంటి దేశాల కు లాభం జరిగే విధంగా వాణిజ్యపరమైన ఒప్పందాలు చేసుకుంటుందని, ఫలితంగా దేశంలో రైతాంగం పండించిన అన్ని రకాల




పంటలకు గిట్టుబాటు ధర లేకుండా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణం లో నేడు మళ్లీ భారతదేశాన్ని బ్రిటిష్ వారికి మోడీ తాకట్టు పెట్టుతున్నారని, గతంలో మాదిరి మళ్లీ స్వాతంత్ర పోరాటం చేయాల్సిన పరిస్థితి మోడీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇప్పటికే భారత దేశంలో కార్పొరేట్ ల చేతుల్లో కీలుబొమ్మగా మారిన మన దేశ ప్రధాని మోడీ గారు అనుసరిస్తున్న విధానాల వల్ల విత్తనాలు ,ఎరువులు, మార్కెట్లు, పంటల బీమా మొదలగు వాటిల్లో కార్పొరేట్ ప్రమేయం పెరిగిందని, ఫలితంగా రైతాంగం పండించిన పంటలకు ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతులలో కూడా అమలు జరగక, చేసిన అప్పులు చెల్లించలేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. ప్రజానీకం వాడే అన్ని రకాల వస్తువుల పైన అధిక భారాలు నాడు బ్రిటిష్ వాడు వ్యాపారం కోసం వచ్చి మన దేశాన్ని పాలించి, భారతీయుల్ని బానిసలుగా చూసి, భారతదేశంలోని సంపదనంతా కొల్ల గొట్టుకుపోయారని, నేడు మోడీ గారు మళ్లీ వాణిజ్యఒప్పందాల పేరుతో, అధిక టారిఫ్ లు ఒప్పుకుంటున్నారన్నారు. కావున కార్మికులు కర్షకులు ఐక్యంగా పోరాడి ఈ దేశాన్ని, వ్యవసాయాన్ని కాపాడుకోవాలని కోరారు. అదేవిధంగా కార్మిక హక్కులను హరించి వేసే లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు, పెరిగిన ధరలకు అనుకూలంగా వ్యవసాయ కూలీల వేతనాలు పెరిగే వరకు, ఉపాధి కూలీల పని దినాలు పెరిగే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.


# అవయవాలను అమ్ముకుని కోట్లు గడిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 13:**
అవయవాలను దానం చేస్తున్నారే తప్ప ఎవరికీ కూడా అవయవాలను అమర్చుట లేదు కేవలం కోటీశ్వరులకు మాత్రమే డబ్బులకు అమ్ముతున్నారు.
కళ్ళు దానం చేస్తున్నారు కానీ ఒక కన్ను కూడా ఎవరైనా వేసుకుని చూస్తున్న వ్యక్తులను ఇంతవరకు చూడలేదు,
దయచేసి అవయవా దానాలు ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రైవేట్ ఆస్పత్రులకు ఇవ్వద్దండి నేరుగా బాధితులకే ఇచ్చే విధంగా ఏర్పాటు చేసుకోండి బుధవారం స్థానిక వినియోగదారుల సంఘ సమావేశంలో జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రమాదాల వల్ల చనిపోయినప్పుడు వారి కళ్ళను ఇతర అవయవాలను కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటలకు దానం చేస్తున్నారు. అయితే వాటిని విదేశాలకు కోటీశ్వరులకు మాత్రమే డబ్బులు తీసుకుని అమరుస్తున్నారు పేదవారికి ఎవ్వరికి కూడా అమర్చట లేదు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ అధికారుల అండదండలు ఉన్నాయి కర్నూలు నంద్యాల జిల్లాలో వేలాదిమంది కళ్ళను దానం చేశారు. అయితే ఇంతవరకు కూడా ఒక్క కన్ను కూడా ఎవరైనా వేసుకొని చూసినట్లు ఎక్కడ కూడా కనబడలేదు



కళ్ళు దానం చేసుకున్న కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్లో ప్రభుత్వానికి లెక్కలు చెప్పాలి. వాటిని ఇతరులకు మరిచినప్పుడు కూడా తెలియజేయాలి హాస్పిటల్ నోటీసు బోర్డు నందు కూడా వేయాలి. అదేవిధంగా పేపర్ ప్రకటన ద్వారా కూడా తమ వద్ద ఎన్ని అవయవాలు ఉన్నాయని తెలియజేయాలి. దాదాపు 50 సంవత్సరాల నుండి ఒక్క నిరుపేద కూడా అవయవాలు పొంది జీవిస్తున్నట్లు ఎక్కడా కూడా దాఖలు లేవు కావున ఎవరైనా అభయ దానం చేయాలంటే ప్రత్యక్షంగా అవసరమైన వారికి మాత్రమే మృతుల బంధువులు అమర్చాల జాగ్రత్తలు తీసుకోవాలని ఇప్పటివరకు ప్రైవేట్ హాస్పిటల్లో అవయవాలు పొందిన రికార్డులు విజిలెన్స్ అధికారులు కలెక్టర్లు ఎస్పీలు, సిబిసిఐడి అధికారులు పర్యవేక్షించి వాటి లెక్కలు చూడాలని అదేవిధంగా ఎంతమందికి అమర్చారు. వాటిని కూడా చూడాలని ఈ సందర్భంగా ఏఈ నాగరాజు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘాల నాయకులు గుటుపల్లి రవికుమార్ లోకనాథ్ లక్ష్మన్న వనం లక్ష్మీదేవి చాముండేశ్వరి మాధవి లత ఓం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాలు ఎందకు?



బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్ధతి మారాలి.

# అన్ని వైపులా విమర్శలు...

## మినిమమ్ బ్యాలెన్స్ తగ్గించిన ఐసీఐసీఐ బ్యాంక్




దేశంలోని రెండో అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్, కొత్తగా తెరిచే సేవింగ్స్ ఖాతాలపై కనీస సగటు బ్యాలెన్స్ (ఎంఏబీ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజుల క్రితం కనీస బ్యాలెన్స్‌ను భారీగా పెంచి విమర్శల పాలైన ఈ బ్యాంక్, తాజాగా కస్టమర్ల నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకతతో తన నిర్ణయాన్ని మార్చుకుంది. పెంచిన ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తూ కొత్త ప్రకటన విడుదల చేసింది.కొత్త నిబంధనల ప్రకారం, నగర ప్రాంతాల్లోని కొత్త కస్టమర్లు తమ ఖాతాల్లో నిర్వహించాల్సిన కనీస సగటు బ్యాలెన్స్‌ను రూ. 50,000 నుంచి రూ. 15,000కు తగ్గించారు. వాస్తవానికి, కొన్ని రోజుల క్రితం ఈ పరిమితిని రూ. 10,000 నుంచి ఏకంగా రూ. 50,000కు పెంచడంతో ఖాతాదారుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో బ్యాంక్ యాజమాన్యం దిగివచ్చి ఈ సవరణ చేసింది. అయితే, పాత నిబంధనతో పోలిస్తే ఇది ఇప్పటికీ రూ. 5,000 ఎక్కువగానే ఉంది.అదేవిధంగా, పట్టణ (సెమీ-అర్బన్) ప్రాంతాల్లోని కొత్త ఖాతాదారులకు కూడా ఊరట కల్పించారు. ఇక్కడ కనీస బ్యాలెన్స్ పరిమితిని రూ. 25,000 నుంచి రూ. 7,500కు తగ్గిస్తున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాత కస్టమర్ల కనీస బ్యాలెన్స్ నిబంధనలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. వారి ఖాతాల్లో ప్రస్తుతం ఉన్న రూ. 5,000 కనీస బ్యాలెన్స్ నిబంధనే కొనసాగుతుంది.కాగా, దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) 2020లోనే తమ సేవింగ్స్ ఖాతాలపై కనీస బ్యాలెన్స్ నిబంధనను పూర్తిగా రద్దు చేసింది. ఇతర బ్యాంకులు కూడా సాధారణంగా రూ. 2,000 నుంచి రూ. 10,000 మధ్యలోనే కనీస బ్యాలెన్స్‌ను నిర్ధారించాయి. ఈ నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా బ్యాలెన్స్ పెంచడం తీవ్ర చర్చనీయాంశం కాగా, విమర్శల నేపథ్యంలో వెనక్కి తగ్గడం గమనార్హం.

# సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

## మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం

## మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు




**ఇస్లామాబాద్,ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :** సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

--------------

# శ్రీవారికి బంగారు లక్ష్మీ కానుక

## బెంగళూరు భక్తుడి విరాళం




తిరుమల,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ): బెంగళూరుకు చెందిన కేఎం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని అలంకరించేందుకు రూ.25 లక్షల విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందించారు. ఈమేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. బెంగళూరుకు చెందిన కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం తితిదే శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందజేశారు. ఈమేరకు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళంగా డీడీని అందజేశారు.

# సమాజ సేవకురాలు సిస్టర్ ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డౌన్ ఆగస్టు 13:** అగష్టు 13 న భారతదేశం నామాతృభూమి ప్రతిజ్ఞ రచయిత శ్రీ పైడిమర్రి వెంకటసుబ్బారావు వర్ధంతి సందర్బంగా మరియు సమాజ సేవకురాలు సిస్టర్ ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతి సందర్బంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో భారతదేశం నామాతృభూమి ప్రతిజ్ఞ రచయిత శ్రీ పైడిమర్రి వెంకటసుబ్బారావు వర్ధంతి మరియు సమాజ సేవకురాలు సిస్టర్ ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..



మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.1)ఫ్లోరెన్స్ నైటింగేల్ మే 12 , 1820 న జన్మించారు. ఔషధం ఎంత ముఖ్యమో, నర్సులు చేసే సేవలు కూడా అంతే ముఖ్యము. లేడి విత్ ది లాంప్ గా పేరెన్నికగన్న ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవల వలన యుద్ధంలో దెబ్బ తిన్న ప్రతి సైనికుడికి తాను బ్రతుకుతాను అన్న ఆశ చిగురించేది. ఎంతో గొప్పింటి ఐన ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగ్ చేయడానికే నిశ్చయించుకుంది. ఎన్నో కష్టాలు ఎదురైనా చిరునవ్వుతో ఎదుర్కొన్నది .ఆ రోజుల్లోనే ఒక విధంగా సంఘం మీద తిరగబడింది. స్త్రీలు ఇంటిపట్టునే ఉండాలన్న కట్టుబాట్లను ఛేదించింది.ప్రతి ఒక్క సిస్టర్ ఫ్లోరెన్స్ ను అదర్శంగా తీసుకుని సేవలందించాలని కోరారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ 1910 ఆగస్ట్ 13 స్వర్గస్తులైనారు.ఇలాంటి మహనీయురాలిని ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడలలో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ మరణించిన అమె సేవ కలకాలం జీవించి ఉంటుందన్నారు. 2)శ్రీ పైడిమర్రి వెంకటసుబ్బారావు జూన్10, 1916 జన్మించారు. నల్గొండ జిల్లా అన్నెపర్తికి చెందిన రచయిత మరియు బహుభాషావేత్త. భారత జాతీయ ప్రతిజ్ఞ భారతదేశం నా మాతృభూమి... రచయిత. ఆయన 1962లో విశాఖపట్నం ట్రెజరీ అధికారిగా ఉన్నపుడు ఈ ప్రతిజ్ఞ తయారు చేశాడు. మన విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడానికి గేయాలుంటే బాగుంటుందని భావించాడు. పలు రచనలు చేసిన అనుభవంతో ఆ ఆలోచనకు రూపమివ్వడం మొదలుపెట్టాడు. ప్రతిజ్ఞకు పదాలు కూర్చాడు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయనిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహామండలి సమావేశం జరిపినపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించి 1965 జనవరి 26 నుంచి దేశమంతటా చదువుతున్నారు.వారు 13-8-1988 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# పేలకు వైద్యం అందించాలన్నదే అమ్మ కోరిక

## అలా మొదలయ్యిందే బసవతారకం ఆస్పత్రి -అమరావతిలో ఆస్పత్రికి బాలయ్య శంకుస్థాపన

**అమరావతి,ఆగస్టు 13ఆంధ్ర ప్రగతి :**

పేదవారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యం అందించడం తన తల్లి కోరిక అని హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ అన్నారు. అదే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిగా సేవలందిస్తోందని ఆయన చెప్పారు. లాభాపేక్ష లేని ఈ ఆసుపత్రి.. దాతల సహకారంతో నడుస్తుందన్నారు. అమరావతిలో బసవతారం క్యాన్సర్ ఆసుపత్రికి 2019లో శంకుస్థాపన జరిగిందన్నారు. అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అంధకార పరిస్థితులు ఏర్పాడ్డాయన్నారు. దీంతో ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టలేకపోయినట్లు- చెప్పారు. ప్రస్తుతం ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టామన్నారు. వర్షం రూపంలో భగవంతుడు కూడా ఆశీస్సులు కురిపించాడని ఆనందం వ్యక్తంచేశారు. రాజధాని పరిధిలోని తుళ్లూరులో బసవతారకం ఇండో అమెరికన్





క్యాన్సర్ ఆస్పత్రి శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ హాజరయ్యారు. తొలుత ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణకు ఆయన పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం బాలయ్యతో కలిసి పూజా కార్యక్రమంలో మోహనకృష్ణ పాల్గొన్నారు.

# గతంతో పోలిస్తే 'ఓటర్-ఫ్రెండ్లీ'నే కదా!



**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాల కంటే ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటరుకు ప్రయోజకరంగానే ఉందని వ్యాఖ్యానించింది. ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ కొనసాగించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం ఆధార్ మినహా అనేక డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవడాన్ని గుర్తుచేసింది. "గతంలో రాష్ట్రంలో నిర్వహించిన సమ్మరీ రివిజన్‌లో ఏడు ధ్రువపత్రాలను మాత్రమే అనుమతించారు. ఎస్ఐఆర్‌లో మాత్రం 11 డాక్యుమెంట్లను అనుమతించడం చూస్తుంటే ఓటరు అనుకూలంగానే కనిపిస్తోంది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్నప్పటికీ అనేక డాక్యుమెంట్లను వాస్తవానికి పరిగణనలోకి తీసుకుంటున్నారు" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దీనితో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ అవి అందరికీ అందుబాటులో లేవన్నారు. ఇందుకు పాస్‌పోర్టును ఉదహరించిన ఆయన.. రాష్ట్రంలో కేవలం ఒకటి, రెండు శాతం మంది దగ్గర మాత్రమే ఇవి ఉన్నాయన్నారు. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. రాష్ట్రంలో 36లక్షల మంది పాస్‌పోర్టు కలిగి ఉన్నారని, ఇది మంచి సంఖ్య మాదిరిగానే కనిపిస్తోందని అభిప్రాయపడింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ పేర్కొన్నారు.

ఇదే అంశంపై ఆగస్టు 12న వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. పౌరసత్వానికి సాక్ష్యాలుగా ఆధార్, ఓటరు ఐడీ కార్డులను పరిగణనలోకి తీసుకోలేమన్న ఈసీ వాదనలతో ఏకీభవించింది. వీటిని బలపరిచే మరికొన్ని పత్రాలూ ఉండాలని.. అయితే, దీనిని స్వతంత్రంగా పరిశీలించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఎన్నికల సంఘానికి ఈ అధికారం ఉందా అన్న అంశాన్ని మొదటగా నిర్ణయించాలని పేర్కొంది.

# నాడు సోనియా పేరు ఓటరు లిస్టులో ఎలా చేరింది? రాహుల్‌కు బీజేపీ కౌంటర్




**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై పలు ప్రశ్నలు లేవనెత్తుతుండగా, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)దీనికి కౌంటర్ వేసింది. రాహుల్ తల్లి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ భారత పౌరురాలు కావడానికి ముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరును ఎలా చేర్చారని ప్రశ్నించింది. భారత ఓటర్ల జాబితా విషయంలో నాడు సోనియా గాంధీ చేసిన ప్రయత్నం ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించినట్లు స్పష్టమవుతోంది. అందుకే అనర్హులు, అక్రమ ఓటర్లను క్రమబద్ధీకరించడంపై రాహుల్‌కున్న వ్యతిరేకత ఇప్పుడు బయటపడుతోందంటూ బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరు తొలుత 1980లో ఓటర్ల జాబితాలో కనిపించింది . ఆమె భారతీయ పౌరురాలు కావడానికి మూడేళ్ల ముందే ఇది జరిగింది. అప్పటికి ఆమె ఇటాలియన్ పౌరసత్వాన్ని కలిగివున్నారు. ఆ సమయంలో గాంధీ కుటుంబం సఫ్దర్‌జంగ్ రోడ్డులోని నాటి ప్రధాని ఇందిర అధికారిక నివాసంలో ఉండేది. ఆ చిరునామాలో నమోదు చేసుకున్న ఓటర్లుగా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ,మేనకా గాంధీ పేర్లున్నాయి. 1980లో న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గం ఓటర్ల జాబితాను సవరించారు. ఈ సవరణ సమయంలో, సోనియా గాంధీ పేరు పోలింగ్ స్టేషన్ 145లో సీరియల్ నంబర్ 388లో జతచేశారు. అయితే ఆమె పౌరసత్వం విషయంలో పలువురి నుంచి వ్యతిరేకత వచ్చిన దరిమిలా ఆమె పేరు జాబితా నుండి తొలగించారు. 1983లో జరిగిన ఓటర్ల జాబితాల సవరణలో, సోనియా గాంధీ పేరు పోలింగ్ స్టేషన్ 140లోని సీరియల్ నంబర్ 236లో నమోదయ్యింది. ఇది 1983 జనవరి ఒకటిన జరిగింది. ఆమెకు 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం లభించిందని మాల్వియా తెలిపారు. భారత పౌరసత్వం లేకుండానే సోనియా గాంధీ పేరు రెండుసార్లు ఓటర్ల జాబితాలోకి ప్రవేశించిందని ఆయన ఆరోపించారు.

# అమితాబ్ పరువు తీస్తోంది.. సిగ్గులేని మనిషి : జయపై కంగన ఫైర్



సమాజ్‌వాదీ పార్టీ , రాజ్యసభ ఎంపీ జయాబచ్చన్‌పై హిమాచల్ ప్రదేశ్‌లోని మండికి చెందిన బీజేపీ ఎంపి కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో తనతో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని బచ్చన్ తోసేస్తున్న వీడియో వైరల్ అయిన నేపథ్యంలో కంగనా ఆమెపై తీవ్ర విమర్శలు చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జయాబచ్చన్ వీడియోను షేర్ చేస్తూ ఇలా కామెంట్ చేసింది. "అత్యంత చెడిపోయిన, విశేషాధికారం కలిగిన మహిళ" అని అంటూ విమర్శలు గుప్పించింది. అంతేకాదు భర్త అమితాబ్ బచ్చన్ మర్యాదను మంట గలుపుతోందంటూ వ్యాఖ్యానించింది. "ఆమె అమితాబ్ బచ్చన్ భార్య కాబట్టి ప్రజలు ఆమె కోపతాపాలను/అర్థంలేని తనాన్ని సహించారు. సమాజ్‌వాదీ పార్టి కోడిపుంజులా పందెంకోడిలా, ప్రవర్తిస్తోందంటూ ఎద్దేవా చేస్తే, ఎంత అవమానం, సిగ్గుచేటు" అని కంగనా మండిపడింది. ప్రస్తుతం కంగనా వ్యాఖ్యలు నెట్టింట చర్చకు దారి తీశాయి. గతంలో జయాబచ్చన ఇలాంటి విమర్శలొచ్చిన సందర్భంలో కంగనా వెనకేసుకొచ్చింది. నిజం చెప్పాలంటే..ఆమె కోపిష్టిమనిషే కానీ అదే సమయంలో ఆమె గొప్ప వ్యక్తి అంటూ జయాను తెగ పొగిడేసింది. 1970లలో ఆమె సినీరంగంలో రాణించారని, సినీ పరిశ్రమలో అత్యంత గౌరవప్రదమైన మహిళల్లో ఒకరు అంటూ జయను కంగనా ప్రశంసించింది. సెల్ఫీ కోసం ఆశతో వచ్చిన అభిమానిని తోసేసి ఏం చేస్తున్నావ్ (క్యా కర్ రహే హై ఆప్?) అంటూ ఆగ్రహం? వ్యక్తం చేసి పక్కకు నెట్టేశారు.దీంతో సదరు వ్యక్తి సారీ చెప్పారు. ఈ అనూహ్య పరిణామానికి అక్కడున్నవారంతా హతాశులైన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట్ హల్‌చల్ చేసింది. సింపుల్‌గా సెల్ఫీ వద్దు అంటే సరిపోయేది.. కానీ అతణ్ణి చేత్తో నెట్టివేయడం దారుణం అంటున్నారు. కొంతమంది యాటిట్యూడ్ అంటూ జయాబచ్చన్‌ను విమర్శించగా, మరి కొందరు జయ ప్రవర్తనను సమర్థించారు కూడా.

# 20 ఏళ్లకే దేశానికి అధ్యక్షుడు..! కట్‌చేస్తే..




నిండా 25 ఏళ్లు లేవు కానీ ఓ దేశానికి అధ్యక్షుడిగా పాలిస్తున్నాడు . అది కూడా స్వయం ప్రకటిత దేశం. ఆ దేశానికి స్వంతంగా జెండా, కేబినేట్, స్వంత కరెన్సీ కూడా ఉంది. ఇదంతా ఎక్కడ..? అంత చిన్న వయసులోనే అధ్యకుడైన ఆ టీనేజర్ ఎవరు అంటే..?.. స్వయం ప్రకటిత దేశానికి అధ్యుడిగా ఉన్న ఆ వ్యక్తి డేనియల్ జాక్సన్. బ్రిటన్‌కి చెందినవాడు, ఆస్ట్రేలియా మూలాలు ఉన్న వ్యక్తి. ఆ దేశం పేరు ఫ్రీ రిపబ్లిక్ ఆఫ్ వెర్డిస్ అత్యంత ఆసక్తికర విషయం ఏంటంటే 18 ఏళ్ల వయసులోనే సొంతంగా ఓ దేశాన్ని క్రియేట్ చేసి తానే అధ్యక్షుడిగా ఉండాలని కలలు కనేవాడట. అలా క్రొయేషియా, సెర్బియా దేశాల మధ్య ఉన్న వివాదాస్పద భూమిని తన రాజ్యంగా ఎంచుకుని స్వయం ప్రకటిత దేశంగా మార్చాడు. వృత్తి రీత్యా డిజిటల్ డిజైనర్, గేమింగ్ ప్లాట్‌ఫామ్ రోబ్లాక్స్‌లో వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించి వేతనం పొందేవాడు. అలాంటి ఈ వ్యక్తి ఈ వెర్రీ ఆలోచనతో మే 30, 2019న ఆ రెండు దేశాల మధ్య ఉండే షెరిస్ అనే ఈ వివాదాస్పద భూమిని స్వతంత్ర రిపబ్లిక్ దేశంగా ప్రకటించాడు. డానుబే నది ఒడ్డున దాదాపు 125 ఏకరాల్లో ఈ దేశం ఉంది. ఈ దేశానికి స్వంత జెండా, కేబినేట్, స్వంత కరెన్సీతో సహా సుమారు 400 మంది రిజిస్టర్ పౌరులు కూడా ఉండటం విశేషం. ఈ చిన్న దేశాన్ని స్థానికంగా 'పాకెట్ త్రీ' అని కూడా పిలుస్తారు.

ఊహకందని విధంగా నిర్బంధం, బహిష్కరణ..

హాయిగా అధ్యక్షుడి సాగిపోతున్న డేనియల్‌కి అక్టోబర్ 2023లో క్రొయేషియా దేశం నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆ చిన్న దేశంలోని ఉంటున్న కొందరు స్థిరనివాసులను, ఆ దేశ అధ్యక్షుడిగా చెప్పుకునే డేనియల్‌ని క్రొయేషియా పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడిని దేశం నుంచి బహిష్కరించారు. ఇంత జరిగినా డేనియల్ తన చిన్న దేశాన్ని రిమోట్‌గా నడుపుతూనే ఉన్నాడు. క్రొయేషియా తనను జాతీయ భద్రతకు ముప్పు అని చెప్పి.. బహిష్కరించారని చెబుతున్నాడు డేనియల్. అంతేగాదు తాను ఏదోలా క్రొయేషియా దేశంతో శాంతియుతంగా ఒప్పందం చేసుకుని..ఈ చిన్న దేశాన్ని అధికారికంగా ప్రకటించేలా చేస్తానని నమ్మకంగా చెబుతున్నాడు. ఆ చర్చలు సఫలమై తన దేశం అధికారికంగా ప్రకటించబడిన వెంటనే తాను అధికారం నుంచి తప్పుకుంటానని కూడా అంటున్నాడు. తానొక సాధారణ పౌరుడిగానే ఉంటానని చెబుతున్నాడు. అదీగాక ఇది తాను సృష్టించిన దేశమే కాబట్టి దీన్ని చూసి గర్విస్తుంటానని, తనకు అదే చాలని గొప్పగా చెబుతున్నాడు డేనియల్.

ఈ చిన్న దేశంలో పౌరసత్వం కోసం..


ఇక డేనియల్ సృష్టించిన ఈ దేశానికి పౌరుడిగా మారాలంటే..వైద్యం లేదా పోలీసింగ్ అనుభవం వంటి నైపుణ్యాలు ఉంటే చాలట. దెబ్బకు సులభంగా ఆ దేశ పౌరసత్వం లభించేస్తుందట. అలాగే తమ దేశానికి చేరుకోవడానికి ఏకైక మార్గం క్రొయేషియా నగరం ఒసిజెక్ నుంచి పడవ మార్గం ద్వారా చేరుకోవాలట.

# అరచాకం నుంచి బయటపడుతున్న పులివెందుల

## ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి

## మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి,**ఆగస్టు 13:**



పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు.

పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ- చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా?శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

# ట్రంప్ టారిఫ్‌ల వేళ.. మాస్కోకు విదేశాంగ మంత్రి జైశంకర్



**ఇంటర్నెట్ డెస్క్:** పాశ్చాత్య దేశాల ఆంక్షలు ఎదుర్కొంటున్న రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని..లేదంటే అధిక పన్నులు విధిస్తామని అమెరికా భారత్‌పై బెదిరింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 20-21 తేదీలలో మాస్కోలో పర్యటించనున్న విదేశాంగ మంత్రి ఇరుదేశాల మధ్య సంబంధాలపై ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాగా జాతీయ భద్రత సలహాదారు అజిత్ డోభాల్ ప్రస్తుతం మాస్కో పర్యటనలో ఉన్నారు. భారీ సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ...రష్యాతో స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా భారత్ అడుగులువేస్తోంది. ఇందులో భాగంగానే భారత ప్రధాని మోదీ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక బంధం బలోపేతంతో పాటు పెట్టుబడులు, వాణిజ్యం, ఆర్థిక విషయాలపై చర్చించుకున్నారని దిల్లీ, మాస్కోల నుంచి విడివిడిగా విడుదలైన అధికారిక ప్రకటనలు తెలిపాయి. ఉక్రెయిన్‌తో ఘర్షణ తాజా పరిస్థితిని పుతిన్ వివరించగా శాంతియుత చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్న తన సూచనను ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివర్లో భారత్ పర్యటనకు వచ్చే పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నట్లు రాసుకొచ్చారు. మరో వైపు 15వ తేదిన పుతిన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అవ్వనున్నారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు, ఉక్రెయిన్‌తో యుద్ధం, వాణిజ్య ఒప్పందాలు మొదలైన విషయాలపై వీరిరువురు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా పాల్గొనే అవకాశముంది.

# స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్‌కు షాక్ ఇచ్చిన విద్యార్థిని.. ఆమె ఏం చేసిందంటే?



**చెన్నై:** యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న తమిళనాడు గవర్నర్‌కు విద్యార్థిని షాక్ ఇచ్చింది. వేదికపై ఉన్న ఆయనను దాటి వెళ్లింది. గవర్నర్ చేతుల మీదుగా కాకుండా వైస్ ఛాన్సలర్ నుంచి డిగ్రీని అందుకున్నది. డీఎంకే నేత భార్య అయిన ఆ విద్యార్థిని చర్యకు సంబంధించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బుధవారం తిరునెల్వేలిలోని మనోన్మణియం సుందరనార్ విశ్వవిద్యాలయం (ఎంఎస్‌యు) 32వ స్నాతకోత్సవ వేడుక జరిగింది. గవర్నర్ ఆర్ఎన్ రవి నుంచి డిగ్రీలు అందుకునేందుకు విద్యార్థినులు బారులు తీరారు. ఆయన చేతుల మీదుగా డిగ్రీ పట్టా స్వీకరించారు. కాగా, విద్యార్థిని జీన్ జోసెఫ్ అందరిని ఆశ్చర్యపరిచింది. వేదికపై ఉన్న గవర్నర్ రవిని దాటి ముందుకు వెళ్లింది. ఆయన చేతుల మీదుగా కాకుండా గవర్నర్ పక్కన ఉన్న వైస్ ఛాన్సలర్ చంద్రశేఖర్ నుంచి డిగ్రీ పట్టా స్వీకరించింది. ఆ తర్వాత గవర్నర్ వైపు తిరిగి ఆయనకు ధన్యవాదాలు చెప్పింది. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం, గవర్నర్ ఆర్ఎన్ రవి మధ్య పెండింగ్ బిల్లులతోపాటు పలు అంశాలపై విభేదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో డీఎంకే నాగర్‌కోయిల్ డిప్యూటీ సెక్రటరీ ఎం రాజన్ భార్య అయిన పీహెచ్డీ విద్యార్థిని జీన్ జోసెఫ్ ఇలా వ్యవహరించింది. గవర్నర్ చేతుల మీదుగా డిగ్రీ పట్టా అందుకునేందుకు ఆమె తిరస్కరించింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం

## పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్

టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం ఎదుర్కొన్నామని పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ అన్నాడు. ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని చెప్పాడు. వెస్టిండీస్ బ్యాటర్ షై హెూప్ పవర్ హిట్టింగ్ తమను కోలుకోలేకుండా చేసిందన్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో వెస్టిండీస్ 202 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. షైహెూప్(94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లతో 120) సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/72), అబ్రర్ అహ్మద్(2/34) రెండేసి వికెట్లు తీయగా.. సయీమ్ ఆయుబ్, మహమ్మద్ నవాజ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం పాకిస్థాన్ 29.2 ఓవర్లలో 92 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సల్మాన్ అఘా(30), మహమ్మద్ నవాజ్(23 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాకిస్థాన్ జట్టులో మొత్తం ఐదుగురు బ్యాటర్లు.. సయీమ్ ఆయుబ్(0), అబ్దుల్లా షఫీక్(0), మహమ్మద్ రిజ్వాన్(0), హసన్ అలీ(0), అబ్రర్ అహ్మద్(0) డకట్‌గా వెనుదిరిగారు. బాబర్ ఆజామ్(9)కూడా నిరాశపర్చాడు. వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్(6/18) ఆరు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. గుడకేష్ మోతీ(2/37) రెండు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బాబర్ ఆజామ్.. బ్యాటింగ్ వైఫల్యం కొంపముంచిందన్నాడు. 'ఈ పిచ్‌పై వరుసగా ఇది మూడో మ్యాచ్. ఈ విషయం మాకు తెలుసు. ఈ మ్యాచ్‌లో మేం 40 ఓవర్ల పాటు బాగా ఆడాం. వెస్టిండీస్‌ను 220 పరుగులకు కట్టడి చేయగలమని భావించాం. మా బ్యాటింగ్ మెరుగ్గా ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఈ గెలుపు క్రెడిట్ షై హెూప్‌దే. మా వ్యూహాలను సరిగ్గానే అమలు చేశాం. కొన్ని ఎడ్జ్‌లు మాకు కలిసి రాలేదు. కానీ షై హెూప్ పవర్ హిట్టింగ్ మాత్రం అసాధారణం. మాకు ఐదుగురు బౌలర్లు లేరని మీరు విమర్శించవచ్చు. కానీ, సైమ్, సల్మాన్ బౌలింగ్ చేయగలరు. అబ్రార్‌తో ఆలస్యంగా బౌలింగ్ చేయించాలనుకున్నాను. కానీ వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటింగ్ వల్ల అతనితో బౌలింగ్ వేయించడం కుదురలేదు. సీల్స్ మమ్మల్ని కట్టడి చేశాడు. ఈ మ్యాచే కాదు ఈ సిరీస్ ఆసాంతం రాణించాడు. ఆరంభంలోనే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయాం. అదే మా పతనాన్ని శాసించింది.'అని రిజ్వాన్ చెప్పుకొచ్చాడు.



# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా...

**• టాప్ 2లోకి రోహిత్ శర్మ**

టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో ప్లేస్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం హిట్‌మ్యాన్ 756 రేటింగ్స్‌తో రెండో స్థానంలో కొనసాగడం విశేషం. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 784 రేటింగ్ పాయింట్స్‌తో గిల్ టాప్‌లో ఉండగా, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి 736 రేటింగ్స్‌తో నాలుగో ప్లేస్‌లో ఉన్నాడు. ఇలా టాప్ 2 ర్యాంకులు మనోళ్లవే కాగా, టాప్ 5లో ముగ్గురు టీమ్ఇండియా బ్యాటర్లు ఉండడం విశేషం. అయితే 2025 ఐపీఎల్ తర్వాత రోహిత్ ఇప్పటిదాకా బరిలోకి దిగలేదు. రోహిత్ ఆఖరి మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాడు. అప్పట్నుంచి మళ్లీ టీమ్ఇండియా వన్డేలు ఆడలేదు. అయినప్పటికీ హిట్ మ్యాన్ ఒక స్థానం మెరుగుపర్చుకోవడం విశేషం. ఇప్పటిదాకా ఆ స్థానంలో ఉన్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఫెయిల్ అయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కేవలం 56 పరుగులే చేశాడు. దీంతో బాబర్ 751 రేటింగ్స్‌తో మూడో స్థానానికి పడిపోయాడు.



# పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విండీస్

**2-1తో మూడు వన్డేల సిరీస్ విండీస్ వశం**



వెస్టిండీస్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో 202 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 294/6 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. 29.2 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో విండీస్ 2-1తో మూడు వన్డేల సిరీస్‌ను దక్కించుకుంది. సొంతగడ్డపై జరిగిన ఈ సిరీస్‌లో విండీస్ సత్తా చాటింది. సిరీస్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడినప్పటికీ, తర్వాత రెండు వన్డేల్లో పుంజుకొని అద్భుత విజయాలు నమోదు చేసింది. దీంతో 34 ఏళ్ల తర్వాత తొలిసారి పాకిస్థాన్‌పై వెస్టిండీస్ వన్డే సిరీస్ నెగ్గింది. దీంతో విండీస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. కాగా, వెస్టిండీస్ చివరిసారిగా 1991లో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది. కాగా, ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హెూప్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 120 పరుగులు చేశాడు. ఎడాపెడా బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో వెస్టిండీస్ మంచి స్కోర్ 294-6 చేసింది. అనంతరం 295 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్‌ను విండీస్ బౌలర్లు ఆటాడేసుకున్నారు. ఏకంగా ఐదుగురు బౌలర్లు డకౌట్ అయ్యారు. ఇందులో కెప్టెన్ రిజ్వాన్ (0) సున్నాకే ఔట్ అవ్వగా, బాబర్ ఆజమ్ (9) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో పాక్ 92 పరుగులకే ఆలౌట్ అవ్వడంపై సోషల్ మీడియాలో ఆజట్టుపై ట్రోల్స్ వస్తున్నాయి. వెస్టిండీస్ జట్టులో హెూప్ ఒక్కడే 120 రన్స్ చేయగా, పాక్ జట్టు మొత్తం కలిసి 92 పరుగులే చేసిందని పాక్‌ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈ లెక్కన హెూప్ ఒక్కడే పాక్‌పై 28 రన్స్‌తో నెగ్గాడంటూ కామెంట్లు చేస్తున్నారు. విండీస్ బౌలర్ జెయిడెన్ సీల్స్ ఈ మ్యాచ్‌లో ఆదరగొట్టాడు. ఈ ఒక్కడే 6 వికెట్లు నేలకూల్చి పాక్ పతనాన్ని శాసించాడు. టాప్ 4 వికెట్లు సీల్స్‌కే పడ్డాయి. ఓపెనర్లు సైమ్ ఆయూబ్ (0), అబ్దుల్లా (0) ఇద్దర్నీ సీల్స్ డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. అనంతరం రిజ్వాన్, బాబర్ ను కూడా ఔట్ చేసి విండీస్‌కు బ్రేక్ ఇచ్చాడు. చివర్లో నసీమ్ షా, హసన్ అలీ వికెట్లు కూడా కూల్చాడు. ఇలా సీమ్స్ ఆరు వికెట్లతో సత్తా చాటగా, గుడాకెశ్ 2, రోస్టన్ చేజ్ 1 వికెట్ దక్కించున్నారు. పాక్ జట్టులోని ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్ ఫెయిల్ అయ్యారు. రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ 23 బంతుల్లో 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ ఇద్దరిపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. మూడో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో వెస్టిండీస్ ఇంత పెద్ద స్కోరును చేరుకోవడంలో కెప్టెన్ షాయ్ హెూప్ కీలక పాత్ర పోషించాడు. అతను బ్యాటింగ్‌తో తన జట్టును ముందుండి నడిపించాడు. షాయ్ హెూప్ సెంచరీ చేశాడు. ఇది వన్డే క్రికెట్‌లో అతనికి 18వది, పాకిస్తాన్‌పై అతని రెండవ సెంచరీ. షాయ్ హెూప్ కేవలం 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 120 పరుగులు చేశాడు. కెప్టెన్ హెూప్ విధ్వంసక బ్యాటింగ్ కారణంగా, మొదటి 42 ఓవర్లలో 6 వికెట్లకు 185 పరుగులు చేసిన వెస్టిండీస్ జట్టు చివరి 8 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 109 పరుగులు జోడించింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు 295 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. నేటి క్రికెట్ యుగంలో ఈ లక్ష్యం అసాధ్యం కాదు. కానీ, వెస్టిండీస్‌పై దానిని ఛేదించడంలో పాకిస్తాన్ చాలా కష్టపడింది, మొత్తం జట్టు కలిసి 100 పరుగులు కూడా చేయలేకపోయింది, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం గురించి చెప్పనక్కర్లేదు. మూడవ వన్డేలో, పాకిస్తాన్ జట్టు 92 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో 202 పరుగుల తేడాతో గెలిచింది. ఇది పరుగుల పరంగా పాకిస్తాన్‌పై అతిపెద్ద ఓటమిగా నిలిచింది. ఈ సందర్భంలో, 2015లో క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన వన్డేలో 150 పరుగుల తేడాతో ఓడిపోయిన రికార్డును అది బద్దలు కొట్టింది. వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్ 200ం పరుగులు సాధించి విజయం నమోదు చేయడం ఇది నాల్గవసారి. కెప్టెన్ షాయ్ హెూప్ బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను దెబ్బతీయడంలో కీలక పాత్ర పోషించగా, జేడెన్ సీల్స్ బంతితో విధ్వంసం సృష్టించాడు. అతను ఒంటి చేత్తో పాకిస్తాన్ జట్టులో సగం మందిని పెవిలియన్ చేరాడు. అతను 7.2 ఓవర్లలో 18 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. పాకిస్తాన్‌తో జరిగిన మూడో వన్డేను వెస్టిండీస్ గెలవడమే కాకుండా, సిరీస్‌ను కూడా గెలుచుకుంది. ఈ విధంగా, వెస్టిండీస్‌పై వన్డే సిరీస్‌ను కోల్పోకుండా 34 ఏళ్లుగా పాకిస్తాన్ నెలకొల్పిన రికార్డును మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్సీలో బద్దలు కొట్టింది. 1991 తర్వాత పాకిస్తాన్‌పై వెస్టిండీస్ తన తొలి వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ శతాబ్దంలో అంటే 2000 తర్వాత ఏ ఫార్మాట్‌లోనైనా పాకిస్తాన్‌పై వెస్టిండీస్ సాధించిన తొలి సిరీస్ విజయం కూడా ఇదే కావడం గమనార్హం.

# మాజీ క్రికెటర్ రైనాకు ఈడీ సమన్లు

**• ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ స్కామ్‌లో ఆరోపణలు**

టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాకు షాక్ తగిలింది. బెట్టింగ్ ప్రమోషన్లకు సంబంధించి ఈడీ నుంచి అతనికి సమన్లు అందాయి. బుధవారం ఆఫీస్ కు హాజరు కావాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుని, మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఈ బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై ఆరోపణలు ఉన్నాయి. నిజానికి భారత ప్రభుత్వం ఈ బెట్టింగ్ యాప్ లను ఎప్పటి నుంచో నిషేధించింది. అయితే పలు మార్గాల ద్వారా ఈ యాప్ లు వినియోగ దారులకు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ బెట్టింగ్ యాప్ లకు ప్రమోషన్ కల్పించిన విషయమై ఇప్పటికే రానా దగ్గుబాటికి తాజాగా ప్రశ్నించారు. అంతకుముందు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవర కొండ, లక్ష్మీ మంచు తదితరులకు సమన్లు పంపినట్లు తెలుస్తోంది. సరోగేట్ యాడ్ల ద్వారా ఈ బెట్టింగ్ యాప్ లను ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ దందా దేశవ్యాప్తంగా వేళ్లూనుకోవడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది. ఈ ఏడాది తొలి మూడు నెలలలోనే ఆన్ లైన్ బెట్టింగ్ వెబ్ సైట్లలో 1.6 బిలియన్ విసిట్లు నమోదు కావడం విశేషం. ఇండియాలో ఆన్ లైన్ బెట్టింగ్ మార్కెట్ విలువ వంద మిలియన్ డాలర్లకు పైబడి ఉంటుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఇక ప్రతి ఏటా పన్నుల ఎగవేసి, 27వేల కోట్లకుపైగా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు పేర్కొంటున్నారు. బెట్టింగ్ యాప్ దందాపై మంగళవారం దేశంలోని 15 చోట్ల ఏకకాలంలో దాడులు జరిగాయి. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, మధురై,



సూరత్ తదితర ప్రదేశాల్లో ఈ దాడులు జరిగాయి. పరి మ్యాచ్ అనే బెట్టింగ్ యాప్ దందాకు సంబంధించి ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ప్రివేన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బెట్టింగ్ దందాలో కోట్లాది మంది భారతీయులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా 22 కోట్ల మందికిపైగా ఈ బెట్టింగ్ రాకెట్ ప్రభావానికి గురయ్యారని, 11 కోట్ల మంది రెగ్యులర్ గా బెట్టింగ్ యాప్ లో విసిట్స్ చేస్తున్నట్లు పలు విధాలుగా సేకరించిన సర్వేల్లో నమోదైనట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ, బెట్టింగ్ దందా వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలకు చైతన్య పరిచేందుకు సోషల్ మీడియాలో వివిధ రకాల క్యాంపెయిన్ల కూడా నడుస్తున్నాయి. ఇక బెట్టింగ్ దందా ద్వారా సంపాదించిన సొమ్మును హవాలా మార్గంలో విదేశాలకు వెళుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వివిద అకౌంట్లకు తరలించి, నగదు రూపంలో ఉప సంహరణ జరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

# బుచ్చి బాబు టోర్నమెంట్‌కు కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే



ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు. ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.

# కామన్వెల్త్ క్రీడలకు బిడ్- భారత ఒలింపిక్ సంఘం ఆమోదం




ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

# నానితో శేఖర్ కమ్ముల మూవీ?



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్.



ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టు-కుంటు-న్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం.

# పీపుల్ మీడియాపై ముంబై సంస్థ కేసు

## రాజసాబ్ విడుదలపై ప్రభావం



**టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు న**మోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.




# డబ్బులిచ్చి ట్రోల్ చేయిస్తున్నారు

తెరపై ఎప్పుడూ చలాకీగా, నవ్వుతూ కనిపించే స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తనలో దాచుకున్న తీవ్ర ఆవేదనను బయటపెట్టారు. కొన్నేళ్లుగా తాను ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ ద్వేషం, ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. ఓ నటిగా తన పని తాను చేసుకుంటున్నా, కొందరు తననే ఎందుకు లక్ష్యంగా చేసుకుని ఇంతలా వేధిస్తున్నారని ప్రశ్నిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలను అడ్డుకోవాలనుకుంటున్నారని... డబ్బులిచ్చి మరీ ట్రోల్ చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల నిఖిల్ తనేజా హోస్ట్ చేసిన 'వి ఆర్ యువా' ప్లాట్‌ఫామ్‌లోని ఓ కార్యక్రమంలో రష్మిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గత కొన్ని సంవత్సరాలుగా నాపై తీవ్రమైన ద్వేషం ప్రదర్శిస్తున్నారు. ప్రతీరోజూ నిద్రలేవగానే నన్ను ద్వేషిస్తూ వచ్చే నెగటివ్ కామెంట్లే కనిపిస్తాయి. అందరికీ నేనే పంచ్ బ్యాగ్‌లా కనిపిస్తున్నానా? ఈ నొప్పిని నేను భరించలేకపోతున్నాను" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. తన మార్ఫింగ్ డీప్‌ఫేక్ వీడియో ఘటనను గుర్తుచేసుకుంటూ రష్మిక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ఆ డీప్‌ఫేక్ వీడియో వచ్చినప్పుడు నేను చాలా భయపడ్డాను. నాకంటే ఎక్కువగా నా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా నా చెల్లెలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నా కుటుంబంలో ఇలాంటివి చూసే అలవాటు ఎవరికీ లేదు. నావల్ల వాళ్లు భయపడటం నన్ను మరింత బాధించింది" అని తెలిపారు.

"ఒక నటిగా నా పని నేను చేస్తున్నాను. నా నటనతో ప్రేక్షకులను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్నాను. అయినా నాపై ఎందుకింత ద్వేషం? నేనేం తప్పు చేశానని నన్ను ఇంతలా టార్గెట్ చేస్తున్నారు?" అని రష్మిక ప్రశ్నించారు. కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న ఈ వేధింపులు తనను మానసికంగా కుంగదీస్తున్నాయని ఆమె వాపోయారు. ప్రస్తుతం రష్మిక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ఆవేదనపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు మద్దతు తెలుపుతున్నారు.

# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

# ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో ఆర్.నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "నారాయణమూర్తిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చో నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత, మీకున్న నిజాయితీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. నారాయణమూర్తిలా రాజీ పడకుండా బతకడం అందరి వల్ల కాదు. అలా బ్రతకడం అంత తేలిక కాదు. అర్ధరాత్రి స్వాతంత్ర్యం, ఒరేయ్ రిక్షా వంటి చాలా సూపర్ హిట్స్ కొట్టారు నారాయణమూర్తి. ఈ సినిమాలో గద్దర్ పాట నాకు బాగా నచ్చింది. ఆ పాట గద్దర్ రాశారు అని చెప్పిన తరువాత ఇంకా ఆనందం వేసింది. నాకు ఇష్టమైన రచయిత ఆయన. ఆగస్టు 22 న ఈ సినిమాను థియేటర్స్‌లో చూడండి"అని అన్నారు. పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ "సినిమా నచ్చింది అని త్రివిక్రమ్ శ్రీనివాస్ చెప్పారు సంతోషం. విద్యను ప్రైవేట్ మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం"అని తెలిపారు.

# ఒటిటిలోకి వచ్చేస్తున్న 'సూపర్‌మ్యాన్'..



సాధారణంగా సూపర్ హీరో చిత్రలకు భలే క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ చిత్రాలను చూసేందుకు చాలా ఇష్టపడుతుంటారు. అందులోనూ సూపర్‌మ్యాన్ సిరీస్‌లో వచ్చే సినిమాలు వేరే లెవల్‌లో ఉంటాయి. డిసి యూనివర్స్ నుంచి వచ్చే ఈ సూపర్ హీరో సిరీస్‌లలో ఏ సినిమా అయినా వేరే లెవల్‌లో ఉంటాయి. 1948 నుంచి సూపర్‌మ్యాన్ సిరీస్‌లో సినిమాలు వస్తున్నాయి. అప్పటి నుంచి ఈ సినిమాకు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. తాజాగా ఈ సిరీస్ నుంచి 'సూపర్‌మ్యాన్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జూలై 11వ తేదీన సూపర్‌మ్యాన్ లేటెస్ట్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే ఈ సినిమాకు ఊహించినంత స్పందన రాలేదు. ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. అయితే విడుదలైన నెల రోజుల్లోనే ఈ సినిమా ఒటిటిలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని సినిమా దర్శకుడు జేమ్స్ గన్ అధికారికంగా ప్రకటించారు. ఈ శుక్రవారం సూపర్‌మ్యాన్ మీ ఇళ్లకు వస్తున్నాడు.. ఈలోపు థియేటర్‌లో అందుబాటులో ఉంటే చూసేయండి అంటూ పేర్కొన్నారు. కాగా, అమెజాన్ ప్రైమ్, యాపిల్ టివి, ఫాండంగో ఒటిటిలో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.

# బెట్టింగ్ యాప్స్ కేసు..

## ఈడీ విచారణకు హాజరైన నటి మంచు లక్ష్మి




అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా నటి, నిర్మాత మంచు లక్ష్మీ ప్రసన్న బుధవారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఉదయం సుమారు 10:30 గంటలకు ఆమె బషీర్‌బాగ్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు.

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గాను కుదుర్చుకున్న ఒప్పందాలు, అందుకు ప్రతిఫలంగా అందుకున్న పారితోషికం, ఇతర ఆర్థిక లావాదేవీల గురించి ఈడీ అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మంచు లక్ష్మి నుంచి అధికారులు వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ కేసులో ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్ (జులై 30), విజయ్ దేవరకొండ (ఆగస్టు 6), రానా దగ్గుబాటి (ఆగస్టు 11) ఈడీ అధికారుల ఎదుట హాజరై తమ వివరణ ఇచ్చారు. వారిని సైతం అధికారులు సుమారు 4 నుంచి 5 గంటల పాటు విచారించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నమోదైన ఐదు వేర్వేరు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్-1867ను ఉల్లంఘించి, అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించారన్న ఆరోపణలతో సుమారు 29 మంది నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కేసు నమోదు చేసింది. గతంలో విచారణకు హాజరైనప్పుడు, తాము కేవలం చట్టబద్ధంగా అనుమతి పొందిన ఆన్‌లైన్ స్కిల్-బేస్డ్ గేమ్‌లను మాత్రమే ప్రమోట్ చేశామని రానా, విజయ్ దేవరకొండ చెప్పినట్లు తెలిసింది. మరోవైపు, తాను ఒక గేమింగ్ యాప్‌నకు ప్రచారం చేసినప్పటికీ, మనస్సాక్షి అంగీకరించక ఎలాంటి పారితోషికం తీసుకోలేదని ప్రకాశ్ రాజ్ ఈడీకి వివరించారు. ఈ కేసులో మరికొంత మంది సెలబ్రిటీలను కూడా ఈడీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.